సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 12, డిసెంబర్ 2024 పేజీలు - 8

## ఇందిరమ్మ ఇండ్లు
## ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్నటువంటి ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించడానికి విచ్చేసినటువంటి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వారి వెంట పిడి రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఎం.ఏ. రషీద్ అనుముల మండల తాహాసిల్దార్ రఘు, ఎంపీడీవో ఆర్ఐ, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

### షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై

# స్వీకరించిన దరఖాస్తులన్నింటి పై నివేదిక సమర్పించాలి

### రాష్ట్ర ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్




*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను సమర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని అన్నారు. ఇదివరకు రంగారెడ్డి, తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేక పోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్‌కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. కాగా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 245 మంది వ్యక్తిగతంగా,కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ నల్గొండ మండలం చర్లపల్లి బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని, ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, అన్ని విద్యా సంస్థల్లో ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదని, తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి వసతులు లేవని, అందువల్ల బాగా చదువుకొని ఉన్నత స్థానంలోకి రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్తినిల చదువు, సౌకర్యాలు, భోజనం, తదితరు అంశాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చర్లపల్లి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు బాగున్నాయని, విద్యార్థినిలు సైతం బాగా చురుకుగా ఉన్నారని అన్నారు. కాగా ఎస్ సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్ సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్, అక్తర్‌కు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్ సి కార్పొరేషన్ ఈడీ, జిఎం కోటేశ్వరరావు, డిఆర్ఓ అమరెందర్, ఆర్డీవో అశోక్ రెడ్డి లు స్వాగతం పలికారు. వీరి వెంట రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యాలయం సుపరింటిండెంట్ సజ్జన్ కుమార్ తదితరులు ఉన్నారు.

### ఏలాంటి తప్పలకు ఆస్కారం లేకుండా

## ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

*నల్గొండ జిల్లా బ్యూరో*

ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే బృందాలకు సూచించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, చందనపల్లి, చిన్న సూరారం గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన సర్వేను తనిఖీ చేశారు. సర్వే నిర్వహిస్తున్న ఇళ్లకు వెళ్లి సర్వే బృందాలతో మాట్లాడుతూ ఇంటి యజమానుల పూర్తి వివరాలను సేకరించాలని అలాగే ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు పరిశీలించాలని, పేరు, చిరునామా, ప్రస్తుతం ఉన్న ఇంటి వివరాలు, ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇల్లు నిర్మించే నూతన స్థలం, వివరాలు అన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి ఆన్‌లైన్ అప్లికేషన్లు వివరాలను అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ నెలాఖరులోగా సర్వేను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజకుమార్ ఉన్నారు.




## యాదగిరిగుట్టలో అయ్యప్ప స్వాముల సామూహిక మహా గిరి ప్రదక్షిణ

వివరాలు 8లో

## ఆంధ్ర సరిహద్దు నుండి సన్నధాన్యం రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాం

### పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### సరిహద్దులో ఇరు రాష్ట్రాల పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఐజి మల్టీజోన్ సత్యనారాయణ

### కోదాడ పట్టణం గ్రామీణ సర్కిల్ స్టేషన్ల తనిఖీ



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నందువలన సరిహద్దుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రం నుండి తన ధాన్యం అక్రమంగా రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని మల్టీజ్ జోన్ ఐజిపి సత్యనారాయణ తెలిపారు. బుధవారం కోదాడ రూరల్ సర్కిల్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇతర శాఖల అధికారులతో కలిసి చెక్ పోస్టల వద్ద అప్రమత్తంగా పని చేస్తూ ఆంధ్రా వైపు నుండి ఇక్కడికి వరి ధాన్యం రాకుండా రైతులకు అండగా పని చేస్తున్నాము అన్నారు. మిర్యాలగూడలో కోదాడలో రైస్ మిల్లు అధికంగా ఉన్నందున పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా కృషి చేస్తున్నాముఅని, రైస్ అక్రమ రవాణా పై కేసులు నమోదు చేసి భారీగా బియ్యం స్వాధీనం చేసుకున్నాముఅని తెలిపారు. తరచుగా బియ్యం అక్రమ దందాకు పాలడుతున్న నర్సింహారావు, జగదీష్ అనే నిందితులపై పిడి యాక్ట్ పెట్టడం జరిగినది అన్నారు. బియ్యం దందా చేస్తున్న వారిని గుర్తించి సూర్యాపేట జిల్లాలో బుధవారం మరో 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాము అన్నారు. ఆంధ్రా, ఒరిస్సా సరిహద్దు

మిగతా 3లో

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు



సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ :- ప్రతి ఒక కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో బుధవారం పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య, పార్లమెంట్ కమిటీ మెంబర్ శ్రీపతి రామ్ రెడ్డి, కృష్ణ తేజ, మున్సిపల్ అధ్యక్షుడు జంగయ్య, భగవంతు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు

# బియ్యం అందజేసిన బిజెపి నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుడాపూర్ గ్రామానికి చెందిన జింకుల అంతమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ బుధవారం దశదిన కర్మ సందర్భంగా 25 కేజీల బియ్యంను స్థానిక బిజెపి సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ్మా ద్వారా పంపించగ ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఎంతో మందికి ఆరోగ్యం విషయంలో హాస్పిటల్ ఖర్చులు అందజేస్తున్నామని తెలిపారు. మంచి, చెడుల కార్యక్రమాలకు తాను ముందుండి తమ వంతు సహాయం అందించడంలో ఇతర పార్టీల కన్నా భారతీయ జనతా పార్టీ ముందు వరుసలో నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశిడి వెంకన్న, బూత్ అధ్యక్షులు మేడి పెద్దులు, వేముల శ్రీరంగం, జింకల రాజు, అక్కెనపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే చింతపల్లి మండల సీఎం కప్ టోర్నమెంట్

## ఎంపీడీవో సుజాత, ఎంఈఓ అంజయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఆదేసానుసారం గ్రామీణ స్థాయి లో సెలక్షన్ అయిన క్రీడాకారులకు 12.12.2024 ఉదయం 9.30 గంటలకు టి జిఎంఎస్ చింతపల్లి పాఠశాల మైదానంలో మండల స్థాయి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించబడును. కావున సెలక్షన్ గ్రామీణ స్థాయిలో సెలక్షన్ అయిన క్రీడాకారులు సమయపాలన పాటించి క్రీడలను విజయవంతం చేయాలనీ మండల ఎంపీడీవో సుజాత, మండల విద్యా అధికారి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# బొల్లంపల్లి రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం


## మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : కొప్పోలు గ్రామ వాస్తవ్యులు బొల్లంపల్లి రాములు అకాల మరణం చెందారని తెలుసుకొని గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ మామిడి నరేష్ కుమార్, ఆవుల కృష్ణ నాగేశ్వరరావు ఆవుల కుమార్ పొగాకు నగేష్ జక్కల జానయ్య బుర్రి విజయ్ ఆవుల మహేష్ బొల్లంపల్లి శ్రీకాంత్ కన్నెబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే.. రాజ మార్గం

## కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తాడు రాజీ పడితే ఇద్దరు గెలుస్తాడు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాజీమార్గమే రాజమార్గం అని కొట్టుకుంటే ఒకరే గెలుస్తాడు రాజు పడితే ఇద్దరు గెలుస్తారని ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం ఈ నెల 14 వరకు జరిగే జాతీయ లోకదాలత్ సందర్బంగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన (కాంపౌడబుల్ కేసులు) కేసుల విషయంలో మాట్లాడినారు. క్షణికావేశంలో, విచక్షణ కోల్పోయి, ఆవివేకంతో పట్టింపులకి పోయి కేసులు నమోదు చేసుకుని పంథాలకి పోకుండా రాజీ పడే కేసులలో కక్షిదారులు రాజీ పడి అన్నదమ్ముల్లా మెలగాలని కోరినారు. రాజీ మార్గమే రాజమార్గం అని, ప్రతి ఒక్క కక్షీ దారుడు జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ పెట్టి కేసులో, డ్రంకెన్ డ్రైవ్ లలో పట్టుబడిన వారు ఈ లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకుని వారిపై నమోదైన కేసులని క్లియర్ చేసుకోవాలని కోరినారు.

# ఎస్సీ వర్గీకరణ ఆర్టికల్ 341కి విరుద్ధం

## మాల మహానాడుజిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు

### దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి

### 15 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



హాలియా, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి పూర్తిగా విరుద్ధమని, వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ బుధవారం నల్లగొండ కలెక్టరేట్‌కి రావడం జరిగినది. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతు భారత రాజ్యాంగంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో షెడ్యూలు కులాలకు కల్పించిన 15 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరములు, భారత రాజ్యాంగము అమలు జరిగి 74 సంవత్సరములు అయినప్పటికీ ఎస్సీలకు కల్పించిన 15 శాతం రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయడంలో పాలకులు విఫలం చెందారని విమర్శించారు. రిజర్వేషన్లు ఇప్పటివరకు పొందని వారికి ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం 1267 కులాలలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో 59 కులాలలో ఎవరు అత్యాంతంగా వెనుకబడినారో వారి డేటా తీసుకొని వెనుక బాటుకు గురైన వారికి రోస్టర్ పద్ధతిలో, ప్రత్యేకంగా అత్యవసరల చర్యల కింద విద్య,ఉద్యోగ,వైద్య, ఆరోగ్య,ఉపాధి, ఆర్థికంగా అభివృద్ధి చేయుటకు ప్రత్యేక శిక్షణ తదితర వసతులు కల్పించి ఇతరులతో పోటీపడి సమానంగా ఎదుగుదలకు కృషి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఎస్సీ వర్గీకరణ అంటూ కుల వివక్షత అంతరాలను పెంచడం మంచిది కాదని సూచించారు. గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీలలో చాలా సూక్ష్మ అంతరాలు ఉన్నాయని, ఒకవేళ ఎస్సీ వర్గీకరణ చేయాలనుకుంటే 341 ఆర్థికల్ ప్రకారంగా దేశములోని అన్ని రాష్ట్రాల శాసనసభలలోను, పార్లమెంటులోనూ 2/3 మెజార్టీతో బిల్లు ప్రవేశపెట్టి అమోదం పొందిన తర్వాత మాత్రమే ఎస్ సి వర్గీకరణ చేయాలని, ఐదుగురుతో కూడిన ధర్మాసనం చెప్పిందని అన్నారు. 1 ఆగస్టు2024 నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగం విరుద్ధమని, కావున దీనిని మేము వ్యతిరేకిస్తున్నామని పేర్కొనరు. ఒకవేళ మాలలు, మాదిగలుగాని మొత్తము 59 కులాలు అందరూ తగిన అర్హత ఉన్నట్లయితే ఆ బ్యాక్లాగ్ పోస్టులు ఎందుకు మిగులుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఒక 10 శాతం కూడా ఎస్సీ రిజర్వేషన్లు అమలు జరగడంలేదని పునరుద్ఘాటించారు. తెలంగాణ ఏర్పాటు అయినప్పటినుండి కూడా బ్యాక్లాగ్ పోస్టులు రెండు లక్షల 50 వేలు ఉన్నయని, ఇవి జనరల్ కోటకు మార్చడం జరిగినదని తెలిపారు. అంటే ఎస్సీలలో ఆ పోస్టులకు కనీస అర్హాత లేని వారు ఉన్నారు. కావున ఆ పోస్టులను జనరల్ కోటకు తరలించడం జరిగిందని, ఇది ఎస్సీలకు జరిగిన తీవ్ర అన్యాయం అన్నారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగంలోని 370 ఆర్టికల్‌ను రద్దుచేసి జమ్ము కాశ్మీర్ స్వతంత్రపతిని హక్కులను తీసివేసిన సంగతి మనకు తెలిసిందే. అలాగే షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశం కూడా పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగంలోని 341 ఆర్టికల్ కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ రిస్టులు, క్రిస్టియన్‌లు, ముస్లింలపై దాడులు చేస్తుంది. బిజెపిని బలపరుస్తున్న వర్గీకరణ వాదులు నిజమైన మనువాదులని పేర్కొన్నారు. అంబేద్కర్ రిస్టూలు సమాజానికి మంచి మార్గాన్ని, దిశను చూయించినటువంటి వాదులు, భహూజన హితం కాంచించే వాళ్లు, దళితుల ఐక్యతను కోరుకునే వాళ్లు అని తెలిపారు.మోడీకి దమ్ముంటే బిజెపి ప్రభుత్వం ఉన్న ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మొదలగు రాష్ట్రాలలో ముందు వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ వారు చేసినట్లయితే ఇక్కడ నిజమైన అంబేద్కరిస్టులు వర్గీకరణను వ్యతిరేకించరని తెలిపారు. మనువాద రాజ్యాంగాన్ని అమలు పరచడం బిజెపి ప్రభుత్వ లక్ష్యమని, దానికి వర్గీకరణ వాదుల మద్దతు ఈ సమాజానికి అసలు మంచిది కాదని అన్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి అన్ని మల్లలింగస్వామి మాల మానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు అంగరాజు స్వర్ణలత నల్లగొండ నియోజకవర్గం అధ్యక్షులు రొయ్య కిరణ్ కుమార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

### సమర్థవంతమైన నాయకుడి కోసం నియోజకవర్గంలో

# టీఆర్ఎస్ కేడర్ ఎదురుచూపు




హుజూర్‌నగర్,మేజర్‌న్యూస్ః సమర్ధవంతమైన నాయకుడి కోసం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ కేడర్ ఎదురుచూస్తోంది. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి అనూహ్యంగా తెరపైకి వచ్చి సా'దారణ ఎన్నికల్లో ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి గెలుపొందిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ నుండి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడంతో హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేయగా వచ్చిన మ'ద్యంతర ఎన్నికల్లో విజయం సా'దించిన సైదిరెడ్డి తిరిగి 2023 ఎన్నికల్లో రెండవసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగినప్పటికి ఉత్తమ్ చేతిలో ఓటమి చెందడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అ'దికారంలోకి రావడం,హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ప్రాతిని"ద్యం వహిస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు లభించడంతో బిఆర్ఎస్ నాయకత్వం నమ్మించి మోసం చేసిందంటూ సన్నిహితుల వద్ద, ముఖ్యనేతల వద్ద ఆరోపిస్తూ జాతీయ స్థాయిలో మళ్లీ అ'దికారంలోకి వచ్చిన బిజెపి పార్టీలో వెళ్లడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు తన వెంట ఎవరూ వెళ్లనప్పటికి పార్టీ పటిష్టత కోసం కొత్త నాయకుడు లేకపోవడంతో క్యాడర్ ఉన్న లీడర్ లేని పార్టీగా ఉంది ప్రస్తుత టిఆర్ఎస్ పరిస్థితి. తాత్కాలిక ఇంచార్జిగా రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డిని పార్టీ అ'దినాయకత్వం పంపించినప్పటికి అందు "టులో లేకపోవడం, కార్యకర్తలు, నాయకులు ఆశించిన మేర నాయకులు కార్యక్రమాలు నిర్వహించడం లేదని సమర్ధవంతమైన నాయకుడు వస్తే పార్టీకి పూర్వ వైభవం తీసుకరావడానికి సిద్ధంగా ఉన్నామని నాయకులు చెబుతున్నప్పటికి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన సైదిరెడ్డి నమ్మి వచ్చిన నాయకులకు సహకారం అందించలేదని అతనిపై ఆరోపణలు చేస్తూ ఆరోపణలు ఇప్పటికే అ'దికార పార్టీలోకి వలసలు వెళ్లగా కొందరు ఏ పార్టీలోకి వెళ్లాలన్న ఆలోచనలో స్తబ్ధతగా ఉన్న పరిస్థితి. కేసీఆర్ అభిమానులు మాత్రం మళ్లీ అ'దికారంలోకి వచ్చేది కేసీఆర్ అని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమానికి అయిన మేము సిద్ధం మాకు సమర్ధవంతమైన నాయకుడిని అందిస్తే చాలు అని తెగేసి చెబుతున్న పరిస్థితి. హుజూర్‌నగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జిగా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వస్తాడన్న వదంతులు వచ్చిన నేపథ్యంలో తాను మాత్రం వచ్చే సమస్య లేదని, అ'దికార జాతీయ పార్టీ బిజెపిలోనే సంతోషంగా ఉన్నానని రావాల్సిన అవసరం లేదని రోవునని తెగేసి చెబుతున్నాడు అన్న వార్తలు వినిపిస్తున్నాయి. నిజం ఏదైనా సదరు మాజీ ఎమ్మెల్యే తిరిగి వచ్చిన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అతనితో పాటు అందరూ కలిసి వస్తారన్న పరిస్థితి లేదని కొందరు నాయకులు తెగేసి చెబుతున్న పరిస్థితి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రస్తుత పరిస్థితిని పార్టీ అ'దిష్టానం ఏ వి'దంగా పరిస్కరిస్తుందో, ఏపాటి సమర్ధవంతమైన నాయకుడిని నియమిస్తుందో వేచిచూడాలి మరి.

# ఆంధ్ర సరిహద్దు నుండి సన్నధాన్యం రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాం

(మొదటిపేజీ తరువాయి)

నుండి పెద్ద మొత్తంలో వస్తున్న గంజాయి నిరోధించడం కోసం పోలీసు నిఘా పెంచిపెద్దమొత్తంలో తరలించే గంజాయి సీజ్ చేస్తున్నందున నేరస్తులు గంజాయిని కొద్ది మొత్తంలో బైక్‌లపై తరలిస్తున్నారు అని, ఇలాంటి వారిపై మరింత నిఘా ఉంచాం అన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు. అక్రమ కార్యకలాపాలను, అక్రమ రవాణాను పటిష్టంగా నిర్మూలిస్తాం అని ఐజి తెలిపినారు. ఐజి వెంట అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రజిత రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ చరమంద రాజు, కోదాడ పట్టణ ఇన్స్‌పెక్టర్ రాము, సబ్ డివిజన్ స్టేషన్‌ల ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# గడ్డిమోపులు దగ్ధం



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలో బుధవారం ఉదయం సమయంలో గడ్డిమోపులు నిప్పు అంటుకున్నాయి సుమారుగా 200 మోపులు గడ్డి తజ్ఞమైందని రైతు వాపోయాడు. రైతు నవీల సత్యం శ్రీ వెంకటేశ్వర విద్యాలయం వెనుకాల పశువుల కోసం అని పశుగ్రాసాన్ని వాముగా వేసుకొని ఉంచగా ఉదయం సమయంలో గడ్డివాము పై నిప్పులు రావడం గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్‌కి, పోలీసులకి సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్నాం ఫైర్ ఇంజన్ నిప్పులు ఆరిపోయింది పక్కన ఇల్లులు ఉండటంతో ప్రజలు ఉపయోగించుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ షమీం అక్తర్‌కు వినతిపత్రం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు.మంగళవారం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీం అక్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జనాభా దామాషా ప్రకారం అధిక శాతం ఉన్న మాదిగలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ వెంటనే చేపట్టాలని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు. ఎస్సీలో ఉన్న 59 ఉప కులాలకు న్యాయం చేయాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ డివిజన్ అధ్యక్షుడు నందిగామ ఆనంద్, ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు, నందిపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్ధి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదివిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

సూర్య



## జర్నలిస్టులపై దాడిచేసిన

# మోహన్‌బాబు పై చర్యలు తీసుకోవాలి




హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః హైదారాాద్‌లో న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన టీవీ9, ఈటీవీ, ఇతర జర్నలిస్టులపై దాడి చేసిన సినీనటుడు మోహన్‌ాబుపై చర్యలు తీసుకోవాలని టియూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అ'ద్యక్షుడు కోల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై దాడికి నిరసనగా బు'దవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టు సంఘాల నాయకులు 'దర్నా చేసి,నిరసన వ్యక్తం చేసి డిఏవో రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియాపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నానయని వీటిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని మీడియాపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు వెలికితీస్తుంటే తట్టుకోలేని కొందరు వ్యక్తులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని జర్నలిస్టులపై దాడులు జరిగితే శిలు కఠినంగా ఉంటాయనే భయం వారిలో ఏర్పడే వి'దంగా చట్టాలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూనియన్ జర్నలిస్టు నాయకులు దేవరం రాంరెడ్డి,బసవోజు శ్రీనివాసచారి, రావులరాజు,దొంతగాని రాజా రమేష్,ఇందిరాల రామకష్ణ,ఆత్మూరి వెంకటేష్, పిల్లలమర్రి శ్రీనివాసరావు,దేవరం వెంకటరెడ్డి,కీతా సు'దాకర్,కొమరాజు అంజయ్య, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

**సూర్యాపేట కలెక్టరేట్ ః** కవరేజ్‌కు వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా




దాడిచేసి గాయపరిచి, అసభ్య పదజాలంతో దూషించిన సినీ నటుడు మంచు మోహన్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనుబంధం) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర కమిటి సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం సమర్పించి అనంతరం ఆయన మాట్లాడారు. వృత్తి బాధ్యతగా కవరేజ్‌కి వెళ్లిన మీడియా ప్రతినిధులను దూషించి దాడి చేయడం హేయమైన చర్య అని అభివర్ణించారు. కుటుంబ విషయాలను బహిర్గతం చేసుకున్న మోహన్‌బాబు మరింత దుందుడుకుగా వ్యవహరించి కవరేజ్‌కి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడిచేయడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రజలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకవచ్చి మీడియా వారిపై దాడి చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్, తండు వెంకటేష్, మధు, వేణుమాదవ్, జనార్ధనచారి, పాషా, పల్లె మణిబాబు, రామచంద్రరాజు, వెంకటేష్, విక్రం, జహీర్ పాల్గొన్నారు.

# లోక్‌ఆదాలత్ సభ్యుల నియామకం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 14వ తేదీన పట్టణంలోని న్యాయస్థాల ప్రాంగణంలో జరిగే జాతీయ మెగా లోక్‌ఆదాలత్‌కు లోక్ ఆదాలత్ సభ్యులను నియమిస్తూ హుజూర్‌నగర్ ద్వితీయ జిల్లా అదనపు న్యాయమూర్తి శ్యాంశ్రీ బు'దవారం ఉత్తర్వులు జారీ చేశారు.రెండవ అదనపు జిల్లా న్యాయస్థానం ెంచీకి ప్రిసైడింగ్ అ'దికారిగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యాంశ్రీ, లోక్‌ఆదాలత్ సభ్యులుగా న్యాయవాదులు జుట్టుకొండ సత్యనారాయణ,ానోతు శంకర్‌నాయక్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ెంచ్‌కి ప్రిసైడింగ్ అ'దికారిగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్,సభ్యులుగా న్యాయవాదులుగా దొంతిరెడ్డి నారాయణరెడ్డి, కొట్టు సురేష్,జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ెంచ్‌కి ప్రిసైడింగ్ అ'దికారిగా మారుతీప్రసాద్, లోక్‌ఆదాలత్ సభ్యులుగా న్యాయవాదులు ఎం.ఎస్ రాఘవరావు,కుక్కడపు నరసింహారావులు వ్యవహరిస్తారని ఆమె ఉత్తర్వులో పేర్కొన్నారు.లోక్ ఆదాలత్ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని ఆమె కోరారు.

# పిల్లలమర్రిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రమణ్య స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి రంగురంగుల పండ్లు, పూలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన 18 మెట్లపై కర్పూరం జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కడారి వెంకన్న గురు స్వామి నిర్వహించిన పూజలో నల్లగొండ జిల్లా తిప్పర్తికి చెందిన ఈద సంజీవ ఆధ్వర్యంలో పాటలుపాడుతూ భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, పిల్లలమర్రి దీక్షాస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

## గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కడారు వెంకటేశ్వర్లు సంద్ర శివ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నగరంలో న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన టీవీ9, ఈటీవీ ఇతర జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కడారు వెంకటేశ్వర్లు సంద్ర శివలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై రోజురోజుకు దాడులు జరుగుతున్నాయని, వీటిని ప్రభుత్వం సీరియస్గా తీసుకొని మీడియాపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు వెలికితీస్తుంటే తట్టుకోలేని కొందరు వ్యక్తులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని, జర్నలిస్టులపై దాడులు జరిగితే శిక్షలు కఠినంగా ఉంటాయని వారిలో భయం ఏర్పడే విధంగా చట్టాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గణపురం విజయ్, కుర్ర గోపి, గుడుగుంట్ల వీరభిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం

## సాగర్ హైవే పై మాల్ మార్కెట్లో పూల వర్షం కురిపించిన అయ్యప్ప స్వాములు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ మార్కెట్ నుండి శబరిమలకు పాదయాత్రకు బయలుదేరిన బండారు. శ్రవణ్, స్వాములు బుధవారం గ్రామానికి వచ్చిన సందర్భంగా సాగర్ హైవే మాల్ మార్కెట్లో ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గురు స్వామి భరత్, కనిగిరి. సుధాకర్, బండారు. రాజేష్, మౌనిక వస్త్రాలయం, అయ్యప్ప స్వాములు, బండారు. పాండు, భాగ్యమ్మ, యాదమ్మ, ప్రసాద్,వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది. కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది.

# బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలోని పెద్ద ఎత్తున అభివృద్ధి

## బీర్లను విమర్శించే హక్కు గొంగిడి దంపతులకు లేదు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్యను విమర్శించే హక్కు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని ముఖ్యంగా గొంగిడి దంపతులకు బీర్లను విమర్శించే హక్కు అసలే లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలంలు అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు 210 కోట్లతో మల్లన్న సాగర్ నుండి పైప్ లైన్ వేయడం ద్వారా జనగామ ఆలేరు బోనగిరి ప్రజలకు తాగునీటి సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ నాయకులు ఈ పని ఎందుకు చేయలేదని అన్నారు. అభివృద్ధి అంతా తామే చేశామని గొంగిడి దంపతులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కానీ పది సంవత్సరాల కాలంలో గొంగిడి దంపతులు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. హైదరాబాద్ వరంగల్ రహదారిపై వంగపల్లి తోపాటు అనేకచోట్ల అండర్పాస్ రోడ్ల నిర్మాణాలు చేయించి ప్రమాదాలు నివారించిన ఘనత మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే గారికి దక్కుతుందని అన్నారు. జాతీయ రహదారిని మరింతగా విశాలం చేసి అభివృద్ధి పరుస్తున్న ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీర్ల ఐలయ్యకే దక్కుతుందని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి ఈ అభివృద్ధి పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గం లో చెరువులు అన్నింటిని పెద్ద ఎత్తున గోదావరి జలాలతో నింపిన ఘనత బీర్ల ఐలయ్య దే అని అన్నారు. గొంగిడి దంపతులు గతంలో ఒక చెరువును కూడా నింపలేదని అన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సొంత ఖర్చులతో కాలువలు తొవ్విస్తూ చెరువులకు మరమ్మతులు చేయిస్తూ గోదావరి జలాలతో నింపుతున్నారని అన్నారు. నిరంతరం 24 గంటలు ప్రజల కోసం కష్టపడుతున్న నాయకుడు బీర్ల అన్నారు. గొంగిడి దంపతుల లాగా తమ స్వార్థం కోసం పనిచేయడం లేదని అన్నారు. గొంగిడి దంపతులు స్వార్థంతో పదేళ్ల కాలంలో వాళ్ల ఆస్తులు పెంచుకునేలా పనిచేశారని అన్నారు. కానీ వారు ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. తపాస్పల్లి నుండి నీళ్లు తెప్పించిన ఘనత బీర్ల ఐలయ్యేదేనని అన్నారు. గొంగిడి దంపతులు తపాస్పల్లి నుండి నీళ్లు ఎందుకు తెప్పించలేకపోయారని విమర్శించారు. ఇకపై తమ నాయకుడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను విమర్శిస్తే సహించేది లేదని ఇకనైనా వారు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. వారు 10 సంవత్సరాల కాలంలో చేయలేని అభివృద్ధిని తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరకాలంలోనే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పెద్ద ఎత్తున ఇప్పించిన ఘనత తమ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యదేనని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించడంలో రాష్ట్రంలోనే రికార్డు సాధించామని అన్నారు. ఇందుకు కృషి చేసిన బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. గొంగిడి దంపతులు ఇకనైనా తమ హద్దుల్లో ఉంటే మంచిదని హెచ్చరించారు. మరోసారి లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్, బంధారపు బిక్షపతి గౌడ్, సీస మనోహర్ గౌడ్, కల్లెం జహంగీర్ గౌడ్, ఎర్రగుంట్ల శేఖర్, పాండవుల సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ఆటల పోటీలలో వెదిరే బ్రదర్స్ స్ఫూర్తితో

# కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

## వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం నీటి వసతి ఏర్పాటు

## నిర్వహించిన 6 విభాగాలలో 5 విభాగాలలో గెలుపు



మునుగోడు. మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి శుక్రవారం వరకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలు బుధవారం మునుగోడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రారంభం అయ్యాయి. ఈ సీఎం కప్ ఇటల పోటీలకు వచ్చే క్రీడాకారులకు, విద్యార్థిని విద్యార్థులకు ఉచిత భోజనం మరియు నీటి వసతి సదుపాయం కల్పించిన్నట్లు కోంపల్లి వేదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ వేధిరే విజయేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలకు 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాలీబాల్ పోటీలకు, అథ్లెటిక్స్ విభాగంలో సబ్ జూనియర్ విభాగం పోటీలకు 14 ఏళ్లు. జూనియర్ విభాగం పోటీలకు 14 నుంచి 20 సంవత్సరాల లోపు బాలబాలికలు, యువకులు చేసుకోవచ్చ న్నారు. ఖోఖో, కబడ్డీ పోటీలకు వయోపరిమితి లేదని వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ దరఖాస్తులను మొబైల్ నుంచి కూడా దరఖాస్తూ చేసుకోవచ్చని వారు తెలిపారు. బుధవారం నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రీడా విభాగాలలో కొంపెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి ఖోఖో బాలురు, బాలికలు మొదటి బహుమతిని సాధించగా, కబడ్డీ బాలురు, బాలికలు ద్వితీయ బహుమతినీ సాధించారు. వాలీబాల్ విభాగంలో బాలికలు మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కోంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పీఈటి గున్ రెడ్డి సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి నిత్యం మమ్మల్ని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ స్ఫూర్తి మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో మేము ఉత్తమ ప్రతిభ కనబరిచామని సంతోషం వ్యక్తం చేశారు.

# యాదగిరిగుట్టలో జర్నలిస్టుల ధర్నా



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో జర్నలిస్టులపై ప్రముఖ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులో పట్టణంలోని వైకుంఠ ద్వారం నుండి బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అమానుషమని అన్నారు. వరుసగా ఇలా జర్నలిస్టులపై దాడులు జరగడం సరైనది కాదని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ బాబు జర్నలిస్టులపై దాడి చేయడం సరైనది కాదని ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడిన జర్నలిస్టులకు తగిన విధంగా న్యాయం చేయాలని కోరారు. మోహన్ బాబు వైఖరి సరైనది కాదని అన్నారు. ఈ విధంగా జర్నలిస్టులపై దాడులు వరుసగా జరుగుతున్న ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం మంచిది కాదని, తక్షణమే కఠిన చర్యలతో పాటు జర్నలిస్టులపై దాడులు జరగకుండా పటిష్టమైన చట్టాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే



చిలుకూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రజా పాలనలో ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి లో లబ్ధిదారులను గుర్తించేందుకు చిలుకూరు మండల కేంద్రం 14వ వార్డు జె జె నగర్ కాలనీలో గురువారం లబ్ధిదారుల నుండి వివరాలను అధికారులు నమోదు చేస్తున్నారు. ఇందులో అర్హత కలిగినటువంటి వారిని గుర్తించి త్వరలో ఇందిరమ్మ ఇండ్లస్థానంలో ఐదు లక్షల రూపాయలు అందజేస్తారని హౌసింగ్ డిపార్ట్ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి షరీఫ్‌ద్దీన్ తెలిపారు.

# యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల అయ్యప్ప స్వాములు యాదగిరిగుట్టలో బుధవారం జరిగిన గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి భరత్ స్వామి మాట్లాడుతూ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు. శివర్ల రమేష్, పడకంటి శివ, మహేష్, బాధపెల్లి కోటి, శేఖర్ స్వామి, చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# కోళ్ల ఫామ్‌కు ముగ్గు పోసి ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తూర్పుగూడెం గ్రామంలో శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా సాంక్షన్ అయినా కోళ్ల ఫామ్‌కు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ముగ్గు బోసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ ఇలాంటి పథకాలు మహిళ అభివృద్ధి కొరకు ఉపయోగపడతాయని అన్నారు. తమ ఇంటి వద్దే స్వయం ఉపాధి ద్వారా



మహిళలకు ఆర్థిక ప్రయోజనం పొందేలా పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పథకాన్ని ఎంపిక చేసిన ప్రతి మండలంలోని వంద మంది డ్వాక్రా మహిళా సంఘాలకు, ఆయా సభ్యులకు అమలు చేయనుంది. బహిరంగ మార్కెట్‌లో కోళ్ల పెంపకానికి, కోడి మాంసానికి ఎంతో డిమాండ్ ఉన్న సంగతి తెలిసిందే. ఫాం కోళ్ల కన్నా నాటు కోళ్లు లేదా పెరటి కోళ్లకు ఎక్కువ డిమాండ్‌తో పాటు ఎక్కువ ధర కూడా ఉండడంతో మహిళలకు ఈ పథకం ద్వారా ఇంటి నుంచే ప్రతి నెలా వేల రూపాయలు సంపాదించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కృష్ణయ్య, ఎపియం రాంబాబు, సీసీ యాదగిరి, సిఎఫ్ నరద, సిఎఫ్ నర్సింగ్ ఈసీ బిక్షం టిఎ దుర్గయ్య, టిఎ, శ్రీను, ఏఫ్ఎ పద్మ, కార్యదర్శి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మధ్యాహ్నం భోజనం కార్మికులు వేతనాలు పెంచాలి

## సత్యనారాయణ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు వేతనం పెంచుతూ జీవో విడుదల చేయా లని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల లోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకంలో ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి కార్మికులకు సకాలంలో బిల్లులు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్ పెంచి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ఛార్జి పెంచకపోవడం బాధాకరమని అన్నారు.నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా కార్మికులపై అదనపు భారం పడుతుందని ఆదనపు భారం తగ్గించడానికి ఒక్కొక్క విద్యార్థికి స్లాబ్ రేటు 25/- రూపాయల చొప్పున నిర్ణయించి అమలు చేయాలని, గుడ్లు అంగన్వాడి కేంద్రాల మాదిరిగా సరఫరా చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూపాయలు పదివేల వేతనం అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని అట్టి హామీని ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జీవో విడుదల చేసి కార్మికులకు వేతనం అమలు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలలో భాగంగా డిసెంబర్ 16, 17 తేదీలలో కార్మికుల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకై చలో కలెక్టరేట్ 48 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్ గా,గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాల న్నారు. వంట షెడ్లు లేనిచోట వెంటనే వంట షెడ్లు నిర్మించి ఇవ్వాలని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, దండ పుష్పలత, ఇందిర, చుక్క సైదమ్మ, దాసరి ఎల్లమ్మ, తక్కెళ్ళ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి పట్టా అందుకున్న వసంత




నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతిగా పని చేస్తున్న ఎ.వసంతకు రసాయన శాస్త్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్‌డి పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ ఎ.హరిపద్మశ్రీ పర్యవేక్షణలో "సూర్యకాంతి ధృక్కోచ్ఛారకాంతి సమక్షంలో ఫోటోకాటలిస్ట్‌లు అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టా పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస రాజు, డా.సాలయ్య, డా.పి.సుభాష్ రెడ్డి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఆమె తల్లిదండ్రులు అమృత దశరథ – కృష్ణవేణి, విద్యార్థులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

# హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ సెంటర్‌ను ప్రారంభం చేసిన పిల్లి రామరాజు యాదవ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణం 8వ వార్డు వాస్తవ్యులు మేకల రవి నల్లగొండ పట్టణంలోని అబ్బాసియా కాలనీ, మేళ్ళ దుప్పలపల్లి రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈ కార్యక్రమంలో మును గోడ్ తాజా మాజీ వైస్ ఎంపీపీ అనంత వీణ, స్వామి గౌడ్, నల్లగొండ బీజేపి మండల ఉపాధ్యక్షులు బుచ్చాల నాగరాజు గౌడ్, నాగిళ్ల యాదయ్య, బొడ్డుపల్లి రవి,మారగోని శంకర్ గౌడ్, రవీందర్ రెడ్డి, పోలె శ్రీను, నందిపాటి ప్రేమ్, కృష్ణారావు, చెదురుబెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి ప్రతిభ పరీక్ష



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలను కోదాడ పట్టణంలోని బాలుర హైస్కూల్ నందు గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మండవ ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 60 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారులు మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లాస్థాయి పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 22న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, మండలవిద్యాధికారులు సలీం షరీఫ్, శ్రీనివాసరావు, గురవయ్య, వెంకటేశ్వర్లు,ఉపేందర్, ప్రసాద్, ధనమూర్తి మండలాల బాధ్యులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో సురేష్, మౌనిక, తెలుగు మీడియం పల్లవి, సమీరా, రెసిడెన్షియల్ విభాగం వరుణ్ తేజ, రోహిణిలు ఆరుగురు రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్నారు.

# నిరుద్యోగ సమస్యల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావిలా మారాయన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించిందని విమర్శించారు. దాని ఫలితంగా ఆ ప్రభుత్వానికి యువకులు, ప్రజలు బుద్ధిచెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇంకా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి అన్నిటికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై ఈ నెల 16న పివైఎల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండి ప్రవీణ్, పెద్దింటి అశోక్‌రెడ్డి, వీరబోయిన లింగయ్య, దూదిపాల ప్రవీణ్, మల్సూర్ నాయక్, ముస్కుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# కషి పట్టుదలతో చదివితే దేనైన్నా సాధించవచ్చు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః కషి, పట్టుదలతో చదివితే దేనినైనా సా'దించవచ్చని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ డిజిఎం సు'దాకర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగేందర్, ఆర్ఐ సుజితలు అన్నారు. బు'దవారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్లో 2023-2024 సంవత్సరంలో 10వ తరగతి పరీ'ల్లో ఉత్తీర్ణులై 10/10 పాయింట్స్ సా'దించిన విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కింది తరగతి నుంచి పోటీ పరీ'ల్లో విజయాలు సా'దించేందుకు పోటీలు నిర్వహించి వారిని సంసిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.పదవ తరగతి విద్యార్థులకు "'దించిన ఉపా'ద్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణరావు, డీన్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపా'ద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం




పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో బు'దవారం ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రంలో జాతీయ "య నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా'దికారి డాక్టర్ పున్నా ఆ'ద్వర్యంలో "యవ్యా'ది స్క్రీనింగ్ పరీ'లు నిర్వహించారు. జ్వరం, తెమడతో,దగ్గు, రక్తం పడటం, అలసట, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం వంటి ల'ణాలు ఉన్న వారి నమూనా తీసుకుని పరీ'ంచారు.కార్యక్రమంలో సిహెచ్‌వో నాగిని, శ్రీనివాస్, విద్య, వెంకటేశ్వర్లు,మమత,శారద, రా'బు, మంజుల ఉన్నారు.

# భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీవో సమావేశం



పాలకవీడు, మేజర్‌న్యూస్ ః మండలంలోని జాన్‌పహడ్ గ్రామ సచివాలయంలో కష్ణానది లిఫ్ట్ నిర్మాణంలో భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం గురించి సంబం'దిత రైతులతో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అ'ద్యక్షుడు ఎన్.వి సుబ్బారావు రైతులకు అ'దిక మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే నష్టపరిహారం పెంచే విషయమై రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రితో విన్నవించి నష్టపరిహార ం పెంచే వి'దంగా కషి చేస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ కమలాకర్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి వూట్ల వెంకటేశ్వర్లు,రైతులు కూరపాటి కోటయ్య, పుల్లారావు,సైదయ్య,నాగేశ్వరరావు, నాగెళ్ల సైదయ్య పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు మేరకు పిల్లలను దత్తత తల్లిదండ్రులకు అప్పగించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు హ్యాండ్ ఓవర్ చేసుకున్న 16 మందిలో తొమ్మిది మంది పిల్లలను దత్తత తీసుకున్న వ్యక్తులకు అప్పగించాలనే హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు, సెప్టెంబర్ 23 ను అమలు చేయాలని అక్షర జ్యోతి ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనుష , తెలంగాణ సమాజ్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు వినయ్ విప్లవ్ కోరారు. ఈ మేరకు వారు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.మే 22న జరిగిన పిల్లల అమ్మకాలు , కొనుగోలుకు సంబంధించిన వ్యవహారం పైన రాచకొండ సిపి స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి సంధ్యారాణి అనే ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడిపించే వ్యక్తి 47 మందిని ఇతరులకు అప్పగించిందని వెల్లడించడం జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి 16 మందిని చైల్డ్ వెల్పర్ కమిటీ అధికారులు హ్యాండ్ ఓవర్ చేసుకోన్నారు. అందులో 9 మంది పిల్లలను దత్తతకు తీసుకున్న వ్యక్తులు జూలై 1న తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు దీనిపైన రివ్యూ చేసి 23 సెప్టెంబర్ రోజున సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 36 ,37, 38 యాక్ట్ ప్రకారం దత్తత తీసుకున్న వ్యక్తులు అన్ని విధాలుగా ఎలిజిబులిటీ అయి ఉంటే తిరిగి ఆ పిల్లల్ని వాళ్ళకి అప్పగించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిషనర్ కి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నవంబర్ 28 న సెకండ్ రివ్యూ లో డివిజన్ బెంచ్ కోర్టు పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి ఈ పిల్లలను లీగల్గా తీసుకొచ్చారా లేదా అన్న విషయాలను తేల్చి ఇప్పుడు దత్తత తీసుకున్న పేరెంట్స్ ఎవరైతే 9 మంది కోర్టుకి వచ్చారో వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలిజబిలిటీ ఉంటే తిరిగి ఆ పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులకే అప్పగించాలని తీర్పు ఇవ్వడం జరిగింది. చైల్డ్ వెల్పర్ కమిషన్ వారు కోర్టు ఇచ్చిన తీర్పుని పక్కన పెట్టి పోలీసు వారు పెట్టిన కేసుని పరిగణలోకి తీసుకొని పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేయకుండా దత్తత తీసుకున్న తల్లిదండ్రులను కూడా ఎంక్వయిరీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ పిల్లల ను అర్బన్ హోమ్స్ కి అప్పగించారు. మే నెల నుంచి జరుగుతున్న ఈ వ్యవహారం పైన కోర్టు ఆదేశాలు కూడా అనుసరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ల పైన తగిన చర్యలు తీసుకొని సంబంధించిన తల్లిదండ్రులకు పిల్లలను తక్షణమే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర జ్యోతి ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ అనుష గారు తెలంగాణ సమాజ్ స్టూడెంట్ యూనియన్ నాయకులు మధు కొండేటి, శశి తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాల అభివృద్ధికి శపథం

## హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి (జూబ్లీహిల్స్) హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నూతన ఛైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అయ్యాక రెండో ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి. సంస్థ కార్యాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం త్యాగరాయగానసభలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ 40యేళ్ళు క్రితం వరంగల్ జనగాం నుండి సిటీకి శపథం చేసి వచ్చి చాల శ్రమపడి పైకివచ్చిన్నట్లు కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సీసీఎల్ ప్రాంగణంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు.పనిచేస్తేనే ఆరోగ్యమని, పనిచేసేందుకే ఈ పదవి తనకు వరించిందని, సంపాదనకోసమో మరేదో ఉద్దేశ్యంతో తాను ఈపదవికి రాలేదని,ఈ గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి నేడు తాను శపథం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రంథాలయ సంస్థలో ఉద్యోగుల సమస్యల ఏవి ఉన్నా పరిష్కారిస్తామన్నారు.365రోజులు గ్రంథాలయ అభివృద్ధికి అంకితమవుతున్నట్లు తెలిపారు.జూబ్లీహిల్స్‌నియోజకవర్గం 7 డివిజన్లలో పేదపిల్లల చదువుకు విశేషమైన కృషిచేసామన్నారు.జూబ్లీహిల్స్ నుండి ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించామని,తాను పోటీచేసి గెలిస్తే మంత్రిపదవికూడా వచ్చేదని అన్నారు. కానీ సీఎం ఆదేశాల మేరకు అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికోసం కష్టపడ్డామన్నారు. ఈ కృషిఫలితంగానే తనకు సీఎం ఈ పదవి ఇచ్చాడని ఉపేందర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ గ్రంథాలయ పరిషత్ ఛైర్మెన్ రియాజ్, నగర గ్రంథాలయ సంస్థకార్యదర్శి పి.పద్మజ, సంస్థలోని అన్ని గ్రంథాలయాల లైబ్రేరియన్లు, రిటైర్డ్ లైబ్రేరియన్లు, ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నేతలు ,జూబ్లీహిల్స్ కాంగ్రెస్



నేతలు, ఉపేందర్‌రెడ్డి కుటుంబసభ్యులు ,మిత్రులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తో పాటు ఎమ్మెల్యే దానం నాగేందర్‌రెడ్డి ,రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర కాంగ్రెస్ ప్రముఖ నేతలు ఎవ్వరూ ఈ ప్రమాణస్వీకారానికి ఏవే కారణాలతో గైర్హాజరు కావడం పట్ల ఉపేందర్‌రెడ్డి కాస్తా విచారం వ్యక్తం చేసారు. తానే వారి వద్దకు వెళ్ళి ఆశీర్వచనాలు తీసుకోనున్నట్లు ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.4యేళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రంథాలయాల అభివృద్ధికి నూరుశాతం కృషిచేస్తామని, మరో 5యేళ్ళుకూడా సీఎం గా రేవంత్‌రెడ్డి పాలనే ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.అవినాశ్‌శాస్త్రి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, రాంమోహన్, సుకేశ్, ఎల్.చంద్రకళ, ఎం.సుబ్బలక్ష్మి, ప్రతిభారెడ్డి, సీతామహాలక్ష్మి, వరప్రసాద్, జానకిరాములు, మహేశ్‌యాదవ్, ఉద్యోగసంఘాల నేతలు అయోధ్య, దేవేందర్, మహేందర్,రిటైర్డ్ ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుఉమా,కవిత, నరేందర్, ప్రవ ల్లిక, మహేశ్వరి ,శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డిని అభినందించారు.

# జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని వెంటనే అరెస్ట్ చెయ్యాలి గడ్డమీది బాలరాజు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సినీ నటుడు మోహన్ బాబు దాడికి ఖండిస్తూ విలేకరులందరూ కెపిహెచ్బి ఒకటో రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మీడియా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా సినీ నటుడు మోహన్ బాబు వ్యవహరి ంచాడని అన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయనపై అత్యా యత్నం కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియాపై తరచుగా జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీమ్ , ప్రధాన కార్యదర్శి రంజిత్ ఎడ్ల , జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యా రెడ్డి, లక్ష్మణ్, హరిబాబు, శశిధర్ పంతులు, శ్రీధర్, హరి, క్రాంతి కుమార్, విష్ణు, సతీష్ నాయుడు, ప్రవీణ్, ఆనంద్ రావు, చంద్రకాంత్, శ్రావణ్, పవన్ , మారుతి , హరి కృుష్ణ, సముద్రాల కిరణ్, రాము, ధనుంజయ్ చారి, సత్యా, షబ్బీర్ అలీ, నాగరాజు, రెహమాన్, బలరాం, కుత్బుల్లాపూర్ కార్యదర్శి సాయి బాబా తదితరులు పాల్గొన్నారు. కేసు నమోదు: నిరసన కార్యక్రమంలో భాగంగా కేపిహెచ్బి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వరరావుకి పిర్యాదు చేసారు. విలేకర్ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# కార్పొరేటర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఆమెకు కు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, శాలువతో సత్కరించారు. కార్పొరేటర్ మరిన్ని జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రజా నాయకురాలుగా మరింత ఉన్నత స్థానానికి ఎదిగి ప్రజలకు మరింత సేవ చేసే విధంగా తనకు అవకాశాలు రావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందీప్, హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ రెడ్డి, హితీష్, శివ, ఆదర్శ తదితరులు పాల్గొన్నారు.

## 'లైబ్రరీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఉమా,మహేశ్వరి, ప్రశాంతి,ప్రవల్లిక, శాలిని, మహేశ్వరి రెడ్డి, స్నేహ, భాగ్య, అమరావతి, రాజేశ్వరి, అరుణజ్యోతి, శివకుమారి, అనితారాణి, స్వర్ణలత, స్వాతి, వినయ్,బాలాజీ, చంద్రశేఖర్,రామాంజనేయులు, రాజేశ్, శ్రీకాంత్‌యాదవ్,,విజయలక్ష్మి,కవిత తదితర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు హైదరాబాద్ నగరగ్రంథాలయ సంస్థ నూతన ఛైర్మెన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి ని అభినందించారు. చిక్కడపల్లిలోని సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ వేడకలో పుష్పగుచ్ఛం అందించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. తమ ఉద్యోగాలను వీలైనంత త్వరగా రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలను పెంచాలని వారు నూతన ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డిని కోరారు.

# డా.మేడసాని మోహన్ అవధానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రసమయి ఆధ్వర్యంలో ప్రముఖ అవధాని డా.మేడసాని మోహన్ అవధానం కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో నిర్వహించారు.భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, డా.కేవీరమణాచారి,జస్టిస్ బి.చంద్రకుమార్,ఎం.నరసింహప్ప,బి.లక్ష్మీకాంతం అతిథులుగా పాల్గొన్నారు. డా,తిరుమల శ్రీనివాసాచార్యులు,డా.టి.గౌరీశంకర్, ఉదయవర్లు, డా.మసనచెన్నప్ప, శంకర్‌నారాయణ, డా.అక్కిరాజు సుందర రామకృష్ణ, డా.సాధన నరసింహాచార్య, డా.శరత్‌జ్యోత్స్నారాణి అవధానంలో పాల్గొన్నారు. ఎంకేఆర్ ఆశాలత,రసమయి వ్యవస్థాకులు ఎంకేరాము ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. అవధాన జీవిత స్వర్ణోత్సవం(50యేళ్ళు)-శీర్షికన ఈ కార్యక్రమం జరిగింది.

# ఆకాంక్ష నోట్ బుక్స్ వితరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి ప్రతి నెల నిర్వహించే కార్యక్రమల్లో భాగంగా రాంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నోటేబుక్స్ అందించడం జరిగింది. ప్రతి నెల ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ బుక్స్ పంచి పెడతామని,ఈ సారి శాంతా వసంత చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఈ కార్యక్రమము నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్తమము లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డా.సురేష్ కుమార్ ,,పాఠశాల సిబ్బంది మాధవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని బుధవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# వైభవంగా శ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహా శంకుస్థాపన మహోత్సవం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీశ్రీ అభయా ఆంజనేయ స్వామి 21 అడుగుల విగ్రహా శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం బు‘దవారం వైభవంగా జరిగింది. శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రా‘దికఅరుణ్‌కుమార్ దేశ్ ముఖ్, యరగాని భో‘ంసుజాత,వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, నరసింహారావు ఉష, మంత్రిప్రగడ అప్పారావుశ్రీలత, కార్యదర్శి గిరిజా కుమారి, యరగాని గోపి, సోమగాని మట్టపల్లి, సోమగాని నాగరాజు, బత్తిని శివాజీ, సురభి గురవయ్య, షేక్ అలీ,యరగాని సతీష్, మొక్క ఆదినారాయణ, రాగం లింగయ్య,యరగాని రామస్వామి, యరగాని పూర్ణ, కట్టోయిన గోవిందు,శీలం కాశయ్య,చిమట చిన్నసైదులు,కందుకూరి నర్సింహా,చిమట పెద్ద సైదులు,నల్లపాటి సైదులు,భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోళి పింగల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీబీనగర్ పట్టణానికి చెందిన మంద పెద్ద యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం మండల కోఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్ చేతుల మీదగా బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటు నరసింహ,పిట్టల శ్రీనివాస్ ఎర్రోళ్ల వెంకటేష్,గుండెగళ్ళ వేణు,ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో అయ్యప్ప స్వాముల సామూహిక మహా గిరి ప్రదక్షిణ

## గిరి ప్రదక్షిణకు భారీ ఎత్తున హాజరైన అయ్యప్ప స్వాములు

## పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన దేవస్థానం







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో బుధవారం అయ్యప్ప స్వాముల సామూహిక మహా గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజామున ప్రారంభమైన ఈ అయ్యప్ప స్వాముల మహా గిరిప్రదక్షిణకు సుమారు పదివేలకు పైగా అయ్యప్ప స్వాములు సాధారణ భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభమైన ఈ గిరిప్రదక్షిణ అయ్యప్ప స్వామి భజనలతో లక్ష్మీ నరసింహ స్వామి వారి సంకీర్తనలతో కొనసాగింది. కళాకారులు భజన మండలి వారు కూడా స్వామివారి కీర్తనలు ఆలపిస్తూ అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. దేవస్థానం ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేసింది. వైకుంఠ ద్వారం వద్ద కళాకారుల కోసం ప్రత్యేక వేదికను అదే విధంగా లైటింగ్ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఆలయ ఈవో భాస్కరరావు, స్థానిక ప్రభుత్వ అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా కొనసాగి తిరిగి స్వామివారి పాదాలు వైకుంఠ ద్వారం వద్దకు చేరుకుంది. అక్కడి నుండి అయ్యప్ప భక్తులు కొండపైకి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గిరిప్రదక్షిణ చేసిన అయ్యప్ప స్వాములకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు. గర్భాలయ దర్శనం చేసుకున్న అయ్యప్ప స్వాములు స్వామివారికి మొక్కులు చెల్లించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ దేవస్థానం వారు ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వాములు అద్భుతంగా జరిగిందని అన్నారు. ఇందుకు ఏర్పాటుచేసిన దేవస్థానం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అయ్యప్ప స్వాములు మహాగిరి ప్రదక్షిణతో యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సుమారు గంట పాటు సాగిన గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా కొనసాగింది.

# ఐజికి ఘన స్వాగతం పలికిన డివిజన్ పోలీసులు



కోదాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఐజి సత్యనారాయణ



రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటుతున్న ఐజి సత్యనారాయణ

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం తనిఖీకి వచ్చిన ఐజి సత్యనారాయణకు జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రజిత రెడ్డి, మునగాల, హుజూర్‌నగర్ సిఐలు పుష్పగుచ్చం ఇచ్చి గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు. ముందుగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం పరిశీలించి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యాలయం నందు నిర్వహిస్తున్న పలు రికార్డ్స్ తనకి చేసి సలహాలు అందించారు. రికార్డ్స్ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన భౌగోళిక మ్యాప్స్, నేరాలకు సంబంధించి హిస్టరీ షీట్స్, నేరాల నమోదు లను పరిశీలించినారు. కేసులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలని సూచించారు. అనంతరం సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించడం జరిగింది. కోదాడ సబ్ డివిజన్ ఎక్కువగా ఆంధ్ర సరిహద్దు కలిగి ఉన్నందున సిబ్బంది అందరూ సమాచారం సేకరిస్తూ టీం వర్క్ చేయాలని ఆదేశించారు. ఇక్కడ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే సమాచారం వచ్చేలాగా సమాచార వనరులు బలోపేతం చేసుకోవాలని అన్నారు. అక్రమ రవాణాలను నివారించడం కోసం పటిష్టంగా పనిచేయాలని చెక్పోస్టుల వద్ద ఆ ప్రమత్తంగా ఉండాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం రానున్న సందర్భంగా సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అక్రమ రవాణాను నిరోధించాలని కోరారు. మీడియాతో మాట్లాడుతూ కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించడానికి రావడం జరిగిందని కార్యాలయంలో రికార్డ్స్ నిర్వహణ, పోలీసింగ్ నిర్వహణ సక్రమంగా జరుగుతున్న అని సిబ్బందిని, సిఐ రజిత రెడ్డిను అభినందిస్తున్నాను అన్నారు.